క్లుప్తంగా

క్రీడాపోటీల్లో విజేతలు



కనుమూరు(పామర్రు): గ్రామంలోని వైఈఎస్ఎం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో త్రోబాల్, టెన్నికాయిట్, షెటిల్ బ్యాట్‌మెంటన్ క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ త్రోబాల్ అండర్ -14 విభాగంలో 12 మంది బాలికలు, 12 మంది బాలురు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో 12 మంది బాలికలు, 12 మంది బాలురు ఎంపికయ్యారు. టెన్నికాయిట్‌లో అండర్-14 విభాగంలో 3 బాలికలు, 3 బారులుఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో 3 బాలికలు, 3 బాలురు ఎంపికయ్యారు. షెటిల్ బ్యాట్‌మెంటన్‌లో అండర్ 14 విభాగంలో 3 బాలికలు, 3 బాలురు ఎంపిక అయ్యారన్నారు. అండర్-17విభాగంలో 3 బాలికలు, 3 బాలురు ఎంపిక అయ్యారు. ప్రత్యేక అతిథులుగా స్థానికులు శంకరరావు, రవీంద్ర, పామర్రు ఎంఈవో-2 జీ పద్మరాణి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.వెంకటేశ్వరరావు, నియోజకవర్గ స్థాయి కన్వీనర్ అప్పికట్ల జవహర్‌బాబు, సెక్రటరీ జీ మురళి, పాఠశాల పీడీ డి.ఆనంద్‌రెడ్డి, ఐదు మండలాల పీడీలు, స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నసమారాధన



గుడివాడ టౌన్: స్థానిక పుల్లలపాడు వంతెన వద్ద శ్రీ బాలగణపతి స్వామి దేవస్థానం నిర్వాహకులు శుక్రవారం భారీ అన్నసమారాధన జరిపారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా ముగిసినందున శాంతి నిమిత్తం ఈ అన్నసమారాధన చేపట్టామన్నారు. తొలుత అన్నదాన కుంభాన్ని స్వామి వారికి సమర్పించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తుల ప్రోత్సాహంతో ఈ ఏడాది అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్న సమారాధనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఘనంగా అన్నాభిషేకం

పామర్రు: స్థానిక విజయవాడరోడ్డులో ఉన్న అంకమ్మ తల్లి దేవస్థానంలోని రేణుకా పరమేశ్వరునికి శుక్రవారం ఘనంగా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయంలో స్వామికి పంచామృతాలతో ఆవుపాలు తదితరాలతో అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. దేవి హోమం చేశారు. అందరికీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వరదా అప్పారావు, కమిటీసభ్యులు ఉటుకూరి ఉమా మహేశ్వరరావు, మేకా పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలి



మండవల్లి: అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వీవీ ఆర్‌కే సుబ్రహ్మణ్యం అన్నారు. అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అవినీతిపై బ్రహ్మాస్త్రం ఏసీబీ కాల్ (14400) యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు బహిర్గతం చేయరని తెలిపారు. బ్యాంకింగ్ రంగం అవినీతి నిర్మూలన లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎల్ ఎస్ భాస్కరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ టి.సురేంద్ర, స్థానిక బ్యాంకు మేనేజర్ బి.దుర్గారావు, సర్పంచ్ సర్పంచ్ మెండా ఝాన్సీ, గన్నవరం మాజీ సర్పంచ్ గుడివాడ తమ్మిస్వామి, వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, ఎం.సుబ్బారావు, ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

ఎమ్మెల్యే డీఎన్నార్



ఆటపాకలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రాష్ట్రంలో ఆరోగ్య విప్లవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. మండలంలోని ఆటపాక శివాలయం, కలిదిండి మండలం కోరుకొల్లు పాఠశాల వద్ద వైద్య శిబిరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్య సంరక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, సర్పంచ్ తలారి మణి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఉపసర్పంచ్ బావిశెట్టి పాము, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈవో రామారావు, డాక్టర్లు బి.శంకర్, అన్నపూర్ణ, కిరణ్‌కుమార్, గీతాంజలి, హాసిని, నాయకులు కన్నా రమేష్, సింగంశెట్టి రాము, చొప్పాల రాము, ముక్కెళ్ళ పెద్దిరాజులు, బందా నారాయణ, తలారి జాన్, పిల్లనగోవి రఫాయిలు, కలిదిండి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గద్దె ఆనంద్ కుమార్, ఎంపీటీసీ చన్నంశెట్టి శిరీషా, ఉపసర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు అంకెం నరసయ్య, మాజీ జడ్పీటీసీ చన్నంశెట్టి కోదండ రామయ్య సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

మండవల్లి: పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. మండలంలోని కానుకొల్లు గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ వైద్యం కోసం పేద ప్రజలు అప్పుల పాలయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం వారి గ్రామంలోనే ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి, తక్షణ వైద్యం అందిస్తూ, వారి ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న సేవలు మరువలేనివని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. ఆరోగ్య శిబిరంలో జరుగుతున్న ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగదాసి థామస్, అల్లినగరం సర్పంచ్ జంపాన వీరబాబు, బొబ్బిలి రత్తయ్యనాయుడు, ఎంపీటీసీ కమదన నాయనబాబు, విష్ణుమూర్తుల శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, అడవి శ్రీనివాసరావు, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, ఏలూరు, మండవల్లి వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

1102 మందికి వైద్య సేవలు

గుడివాడ టౌన్: దీర్ఘకాలిక వ్యాధులున్నవారిని గుర్తించి అవసరమైతే ఆరోగ్యశ్రీని వినియోగించాలని గుడివాడ ఆర్డీఓ పి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక నలందా మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం చిన్న చిన్న సమస్యలకే కాక పెద్ద సమస్యలతో బాధపడుతున్నవారికి మెరుగైన సేవలనిమిత్తం ఆరోగ్యశ్రీని వినియోగించాలని వైద్యులకు సూచించారు. అవసరమైతే వారి పాత వైద్య చరిత్ర కూడా సురక్ష కార్యక్రమంలో తీసుకువచ్చి పూర్తిగా పరిశీలించి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో మొత్తం 1102 మందికి వైద్యసేవలందించగా వీరిలో పురుషులు 421, మహిళలు 635, చిన్నారులు 46 మంది సేవలు పొందారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వి మురళీకృష్ణ, తహసీల్దార్ కె ఆంజనేయులు, జిల్లా వైద్యుడు డాక్టర్ సతీష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీసెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు చింతల భాస్కరరావు, మల్లిపూడి చక్రవర్తి, వీరిశెట్టి నరసింహరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణమోహన్, రమణకుమార్, కొలుసు నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



వైద్యులకు సూచనలు ఇస్తున్న ఆర్డీఓ పద్మావతి, పక్కన ఇతర అధికారులు



కృష్ణాపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ విఠల్‌పాల్, సర్పంచ్

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పుట్టగుంట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ పి.పద్మావతి వైద్య శిబిరంలో సేవలను పరిశీలించారు. మొత్తం 436 మందికి ఈ శిబిరంలో వైద్యసేవలు అందించగా వీరిలో మహిళలు 217, పురుషులు 135, చిన్నారులు 77 మంది ఈ సేవలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి. శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పూడి సుధాకరరావు, గ్రామ సర్పంచ్ టీవీ భాస్కరరెడ్డి, వైద్యులు డాక్టర్ ఎం.జీవన్‌కుమార్, డాక్టర్ ఎం. సంఘమిత్ర, డాక్టర్ శివనాగిరెడ్డి, డాక్టర్ పావనిశ్రీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

448 మందికి వైద్య పరీక్షలు

పమిడిముక్కల: మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచ్ వీరంకి బలుసలమ్మ, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు బాలాజీ, అఖిల 448 మంది రోగులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఉయ్యూరు ఆర్డీఓ విజయ్‌కుమార్ వైద్య శిబిరాన్ని సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకొన్నారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ విఠల్‌పాల్, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి విద్యాధర్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యార్లగడ్డ శివ, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, పార్టీ నాయకులు వీరంకి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



మంత్రిపాలెంలో కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తమాలజిస్ట్ ధనలక్ష్మి



కల్వపూడి అగ్రహారంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



కొండిపర్రులో ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

గుడివాడరూరల్: మండల పరిధిలోని కల్వపూడి అగ్రహారం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఎంపీపీ గద్దే పుష్పరాణి ప్రారంభించారు. పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో 380 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశామన్నారు. ఎంపీడీవో వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పోటూరి వెంకటేశ్వరమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు (ఆగస్టిన్), వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పోటూరి శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు, పర్నాస సర్పంచ్ గొర్ల రాజేష్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం ఈ వైద్య శిబిరాన్ని గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కె.ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

మంత్రిపాలెం(మొవ్వ): మండలం నిడుమోలు పీహెచ్‌సీ పరిధిలోని మంత్రిపాలెం ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పంచాయతీ పరిధిలోని మాకులవాని పాలెం, సూరసానిపల్లి, చినగూడెం, పెదగూడెం ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసిన 430 రోగులకు వైద్యసేవలు అందించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌లు సీహెచ్ సోమరాజు, మొవ్వ పీహెచ్‌సీ డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ నిహారిక (విజయవాడ), డాక్టర్ ఫణి శంకర్ (విజయవాడ), ఆప్తమాలజిస్ట్ జే ధనలక్ష్మి రోగులకు వైద్య సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏడుగురు ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు, సీహెచ్‌వోలు రోగులకు షుగర్, బీపీ, సీజనల్ జ్వరాలకు రక్త పరీక్షలు, కంటి పరీక్షలు చేయించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పంది కృష్ణ, ఎంపీటీసీ కాకుమాను శ్రీలక్ష్మిలు ప్రారంభించగా మండల ప్రత్యేక అధికారి డి.విజయవర్ధనరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్ , పంచాయతీ కార్యదర్శి ఎంఎస్ఎస్ మూర్తి పర్యవేక్షించారు.

మోపర్రు(పెదపారుపూడి): మండలంలోని మోపర్రు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీ సీఈవో జ్యోతిబసు పరిశీలించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఎంపీపీ గోగం సురేష్, సర్పంచ్‌లు జూపల్లి రాజేశ్వరీ, గోళ్ళ సోమేశ్వరరావు,నీలపాల పేరేసు, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మీ, తహసీల్దార్ వి.సత్యనారయణ, సీడీపీవో భానుశ్రీ, ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, నాయకులు జూపల్లి వెంకట్రావు, కొడవళ్ల మురళి, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదగొన్నూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంపీడీవో మల్లీశ్వరి, కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య ప్రారంభించారు. ముదినేపల్లి, గురజ, దేవపూడి పీహెచ్‌సీల వైద్యాధికారులు, సిబ్బంది 325 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మలచర్ల ఏసుబాబు, వైస్‌ఎంపీపీ చొప్పర్ల సునీత, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, స్థానిక నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

కొండిపర్రు(పామర్రు): మండలంలోని కొండిపర్రు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ ప్రారంభించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి, మార్క్‌ఫెడ్ మేనేజర్ మురళీ కిషోర్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి, స్థానిక నాయకులు మల్లేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవికాంత్‌రెడ్డి, ఫణీంద్రరెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, సెక్రటరీ సుబ్రమణ్యం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లాలో 370 వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

డీఎంహెచ్‌ఓ గీతాబాయి



కృష్ణాపురం వైద్య శిబిరంలో వివరాలు తెలుసుకొంటున్న డీఎంహెచ్‌ఓ గీతాబాయి

పమిడిముక్కల: జగనన్న ఆరోగ్య సురక్షకు మంచి స్పందన లభిస్తోందని, ప్రజల ఆరోగ్యానికి రక్షగా ఉందని డీఎంహెచ్‌ఓ గీతాబాయి తెలిపారు. మండలంలోని కృష్ణాపురంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం సందర్శించి, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 4వ తేదీ వరకు 370 వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటి వరకు ఐదు రోజుల్లో 98 వైద్య శిబిరాలు జరిగాయన్నారు. ప్రతి రోజు 11 వేల ఓపీ వస్తుందని చెప్పారు. ప్రతి శిబిరంలో 30-40 మంది వైద్య, సచివాలయ సిబ్బంది సేవలందిస్తున్నారన్నారు. ఐదు దశల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నామని, వైద్య శిబిరాల్లో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 150 మందికి మైరుగైన వైద్యం అవసరమని గుర్తించామని, వారికి పెద్ద ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి బలుసలమ్మ, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య పాల్గొన్నారు.

గరికపర్రు ఎంపీయూపీ పాఠశాలలో



తోట్లవల్లూరు: మండలంలోని గరికపర్రు ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి సందర్శించారు. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో వైద్యబృందం 719 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసింది. బీపీ, షుగర్, ఈసీజీ, క్లె పరీక్షలు, వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా 202 మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. సర్పంచ్ వీరంకి రమాదేవి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, కుమ్మమూరు సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సాయిలక్ష్మి, సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు తగదు

వైఎస్సార్ సీపీ కృష్ణా జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్ఞానమణి




మాట్లాడుతున్న కైలే జ్ఞానమణి, పక్కన మహిళానేతలు

పామర్రు: రాష్ట్ర మంత్రి ఆర్కే రోజాపై టీడీపీ నాయకుడు బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను కృష్ణా జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ మహిళా మంత్రిని అవమానించడానికి టీడీపీ నేతలు సిగ్గు పడాలన్నారు. మంత్రిని అగౌరవపరిస్తే చూస్తూ సహించేది లేదని హెచ్చరించారు. చంద్రబాబుకు అన్యాయం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భువనేశ్వరీ, బ్రాహ్మణిలకు ప్రజల కష్టాల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఇప్పుడు రోడ్లపైకి చేరి గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు చేసిన అక్రమాలను సీఐడీ ఆధారాలతో బయట పెట్టింది కాబట్టే ఆయన జైలులో ఉన్నారన్నారు. టీడీపీ మహిళలు కూడా బండారు సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఖండించాల్సిన అవసరం ఉన్నదన్నారు. బండారు మాట్లాడిన నీచమైన మాటలను ఖండిచాల్సిన నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లు మిన్న కుండటంపై రానున్న కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కృష్ణా జిల్లా వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యదర్శి మూల్పూరి హరీష, పామర్రు జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, ఎంపీటీసీ బి. వెంకటేశ్వరమ్మ, సర్పంచ్‌లు జీ విజయ భారతి, శాంతకుమారి, ఉండ్రపూడి వీరాంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ కుందేటి రాణి పాల్గొన్నారు.

భర్త వేధింపులపై భార్య ఫిర్యాదు

తోట్లవల్లూరు: వేధింపుల భర్తపై కేసు నమోదైన ఘటన తోట్లవల్లూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని గరికపర్రుకు చెందిన ఉయ్యూరు అంకాలయ్య అదే గ్రామానికి చెందిన విజయలక్ష్మిని 14 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇరువురు కుమార్తెలు ఉన్నారు. హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేసే అంకాలయ్య ఆరు నెలల క్రితం ఉద్యోగం మానేసి గరికపర్రు వచ్చి నివశిస్తున్నాడు. తరచూ భార్య విజయలక్ష్మితో గొడవ పడుతుండటంతో నెల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త వేధింపులపై భార్య విజయలక్ష్మి స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ దినోత్సవం



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దివ్యాంగులు

ఎలకుర్రు(పామర్రు): గ్రామంలోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్టులో శుక్రవారం ఘనంగా ప్రపంచ సెరిబ్రల్ పాల్సి దినోత్సవం (మస్తిష్క పక్షవాతం) నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సురేష్ చంద్రరెడ్డి మాట్లాడుతూ చిన్నారులలో అంగవైకల్యం రావడానికి బిడ్డ తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లికి ఉన్న ఇన్ఫెక్షన్ శిశువుకు సంక్రమించి ప్రామిటివ్ బేబీస్ జన్మిస్తారన్నారు. కాన్పు కష్టమైనప్పుడు జన్మించిన బిడ్డకు హైపోగ్లై సేమియాకు గురికావడం, మెదడు పెరుగుదలలో నిర్మాణపరమైన లోపాలు రావడం జరుగుతుందని తెలిపారు. దీని నివారణకు గర్భిణులు అందరూ వ్యాధి నిరోధక టీకాల ద్వారా కొన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. అనంతరం దివ్యాంగులైనచిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరంచాయి. ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు, సిబ్బంది వసుంధర, చిన్నారులు పాల్గొన్నారు.

9న అప్రంటీస్ మేళా

గుడివాడ టౌన్: స్థానిక కేబీఆర్ గవర్నమెంట్ ఐటీఐలో నేషనల్ అప్రంటీస్ మేళా ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.హరిధర్మేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి నేషనల్ అప్రంటీస్ మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులు (అన్ని ట్రేడుల వారు) ఇందుకు అర్హులన్నారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ మేళాను విద్యార్థులు వినియోగించుకోవలసిందిగా కోరారు. వివరాలకు 82975 74757ను సంప్రదించాలని కోరారు.